


ప్రతి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

గురువారం 01 జనవరి 2026 - పేజీలు 11


## సారస్‌లో ఆహార పదార్థాల ఘుమఘుమలు



"ఇందులో 150 స్టాల్ లు ఇతర రాష్ట్రాల నుండి ఏర్పాటు చేస్తుండగా, రాష్ట్రం నుండి 150 స్టాల్ లు ఏర్పాటు చేస్తున్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుంది."

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) లో భారత దేశ విభిన్న ఆహార పదార్థాల ఘుమ ఘుమలకు సిద్ధం అవుతుంది. సారస్ ప్రదర్శన జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహిస్తున్న సంగతి విదితమే. గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటుకు ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి పరిశీలించారు. మూడు వందల ప్రదర్శన శాలల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు సెర్ప్ డైరెక్టర్ పద్మావతి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి వివరించారు.సారస్ ను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తోంది. గుంటూరు మిరపకు ప్రసిద్ధి చెందడంతో "మిరప కాయ" నే మస్కట్ గా ఎంపిక చేసి రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత ప్రవేశం, పార్కింగ్ సదుపాయం ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. స్టాల్ లు, ఆహార పదార్థాల స్టాల్ లు, తయారీ., సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, పార్కింగ్ ప్రత్యేక అనుభూతుల

2లో



## నిర్మల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మల ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్ఞాన సౌందరి మాట్లాడుతూ... 2025వ సంవత్సరం ఎన్నో విలువైన అనుభవాలను నేర్పిందన్నారు. విజయాల మనకు ఆనందాన్ని ఇచ్చాయని, గెలుపోటములను పాఠాలుగా తీసుకొని 2026వ సంవత్సరంలో మరింత క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానం, విలువలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని, కనుక మంచి అలవాట్లతో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరం మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సిబ్బందికి నూతన సంవత్సర

2లో



2లో

## పలు చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

## అర్హులందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం


ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం 39వ డివిజన్ నేతాజీ నగర్‌లో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ప్రతి నెలా నిర్విరామంగా, ఎలాంటి అంతరాయం లేకుండా పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, సాధారణంగా ప్రతి నెల 1వ తేదీన అందజేయాల్సిన పెన్షన్లను ఈసారి ప్రజలకు మరింత సౌకర్యంగా

2లో



## వాదోపవాదాల మధ్య కౌన్సిల్ సమావేశం





**తెనాలి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్నా ఇప్పటి వరకు నూతన పింఛన్లను ఇవ్వలేదు. కనీసం దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్ కూడా పనిచేయడం లేదు. కొత్త పింఛన్లు ఇప్పించమని వృద్ధులు, వికలాంగులు తమ వద్ద ఏకరువు పెడుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఆవుల కోటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని కౌన్సిల్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. పింఛన్లపై చర్చ జరుగుతుండగా టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి తమ ప్రభుత్వంలో పింఛన్లు పెంపు చేశామని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీంతో వైఎస్సార్‌సీపీ, టీడీపీ కౌన్సిలర్లు మధ్య వాదోపవాదాలు ప్రారంభమవడంతో సమావేశం గందరగోళంగా మారింది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక సంతింపచేసేందుకు ప్రయత్నించారు.

### సమన్యాయం పాటించండి

తెనాలి పట్టణంలో జరిగే అనాధికార కట్టడాలు, అక్రమణాలపై మున్సిపల్ అధికా రులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైఎ స్సార్‌సీపీ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ప్రశ్నిం చారు. టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు కొందరూ తమ ఇ ష్టానుసారంగా వ్యవహించడం వలన తెనాలి పట్ట ణంలో అనాధికార కట్టడాలు పెరిగాయని ఆరోపి ంచారు. అందరిని సమన్యాయంతో చూడాలని, అస మానతలతో చూడటం మంచి పద్దతి కాదని సూచి ంచారు. మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్ప లనాయుడు, ఏసీపీ వాణిలు సమన్వయ లోపం వలన కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవమని తెలిపారు. టౌన్ ప్లానింగ్‌లో నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.

# తాడికొండ అడ్డరోడ్డులోని పున్నమ్మ చెరువును రక్షిస్తాం

– అమ్మ సెయింట్ మదర్ తెరిసా కార్యాలయంలో బ్రహ్మయ్యకు ఘన సన్మానం

– మదర్ థెరీసా కార్యాలయం సందర్శించిన గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** నూతనంగా గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మొనట రింగు సభ్యులుగా ఎన్నికైన తుళ్లూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కంతేటి బ్రహ్మయ్య బుధవారం తాడికొండ అడ్డరోడ్డులోని తోడేటి పూలరాజు అధ్యక్షులుగా నిర్వహించబడుతున్న" అమ్మ మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలరాజు కబ్జాదారుల కబంధహస్తాలలో పున్నమ్మ చెరువు స్థలం ఉన్నదని వివరించారు. 125 సంవత్సరాల గణతంత్ర కలిగిన ఈ చెరువు లక్షలాది మంది బాటసారులకు దాదాపును తీర్చడమే కాకుండా.. జంతువులకు పశువులకు పక్షులకు ఉపయకరంగా ఉండేది అన్నారు. కొందరు భూ కబ్జాదారులు.. దొంగ సర్టిఫికెట్లను సృష్టించి. వారి పేరుతో సంబంధాలేని వ్యక్తుల చేత రిజిస్ట్రేషన్ చేయించుకొని.. కోట్లాది రూపాయలు విలువగల ఈ స్థలాన్ని కబ్జా చేసి దానిని పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారముగా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని నూతనంగా ఎన్నికైన గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. ఆయన కూడా స్పందించి ఈ విషయం తన దగ్గర ఉందని ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి ఉందా డాక్యుమెంటు ల గురించి వివరించి అదే స్థానంలో యధావిధిగా చెరువును తొవ్వే విధంగా ఏర్పాటు చేస్తానని చెప్పినట్లు ఆయన బ్రహ్మకు వివరించారు. అన్యాకురాంతంగా ప్రజలకు ఉపయోగపడే చెరువును కూర్చుటమే కాకుండా అడ్డు వచ్చిన వారిపై తప్పుడు కేసులను బలయించడమే కాకుండా భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లగా అక్కడ స్వచ్ఛంద సేవ సంస్థను నడుపుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నటువంటి తనపై కేసులు బనాయిస్తూ ప్రభుత్వం నుంచి కబ్జాదాల నుంచి ఎటువంటి న్యాయం లేకుండా అడ్డుపడుతూ ఉంటాను కబ్జాదారులు వివరిస్తున్నారని ఆయన అన్నారు. కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులు వాస్తవాలను విస్మరించి వారికి ఎందుకు సదరిస్తున్నారు అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇంతగా పోరాడుతున్న పోత్రాజుకి న్యాయం జరగకపోగా ఆయనపై కేసులు సిగ్గుచేటని బ్రహ్మయ్య అన్నారు. వాస్తవాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నప్పటికీ అధికారులు రాజకీయ నాయకులు పోలరాజు చేస్తున్న పోవడానికి మద్దతు ఇవ్వకపోగా కబ్జాదారులకు సహకరించడం బడి చూస్తే పోత్రాజుకు అన్యాయమే జరిగిందని భావించవలసి ఉందని ఆయన అన్నారు. బ్రహ్మయ్యకు శాలువాతో సన్మానం చేసి నూతన సంవత్సర కేక్ కట్ చేశారు.. ఈ కార్యక్రమంలో రెవరెండ్ డి శామ్యూల్, ఇశ్రాయేలు, కే శివయ్య, కాకి సుజాతమ్మ, దళిత నాయకుడు చిలకా సాంబయ్య, ఆరుమళ్ళ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఉండేలా 31వ తేదీకే ముందుగానే అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో పెన్షన్ తీసుకుంటూ మృతి చెందిన లబ్ధిదారుల పెన్షన్లను వారి భార్యలకు వితంతు పెన్షన్ లాగా మంజూరు చేయడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్ వ్యవస్థ మరింత పారదర్శకంగా, మానవీయంగా అమలు అవుతుందని తెలిపారు. ఆర్థిక భారం ఎంత ఉన్నప్పటికీ, పేద కుటుంబాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సామాజిక పెన్షన్ మొత్తాన్ని రూ.4000కి పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇది కూటమి ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వివిధ కేటగిరీలలో దాదాపు 21 వేల మందికి సామాజిక పెన్షన్లు అందజేయబడుతున్నాయని, ఇంకా అర్హులైన వారు ఎవరికైనా మిగిలి ఉంటే రానున్న రోజుల్లో వారిని కూడా ఈ పథకంలో చేర్చి పెన్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో వ్యక్తిగత ద్వేషాలతో, రాజకీయ కారణాలతో తొలగించబడిన పెన్షన్లను కూడా పునరుద్ధరిస్తామని తెలిపారు.ఇటీవల కొందరు నేతలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా, నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని, అది ప్రతి ఒక్కరికీ కళ్లకు కనిపిస్తోందని అన్నారు. అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని పూర్తిగా వెనక్కి నెట్టిన గత ప్రభుత్వం తమ ఓటమిపై ఆత్మవిమర్శ చేసుకోకుండా, అస్తిత్వం కాపాడుకోవడానికి మాత్రమే దుష్ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. వ్యక్తిగత విమర్శలు, రాజకీయ దూషణలకు స్పందించడం సమయ వృథా అని పేర్కొంటూ, ప్రజలందరూ అలాంటి వ్యాఖ్యలను పట్టించుకోవద్దని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య, రుస్తుం బాబు, మొహమ్మద్ రఫీ, సుధారాణి, తోట వెంకటేస్వర్లు,ఖాదర్ బుడే తదితరులు పాల్గొన్నారు.

# వాదోపవాదాల మధ్య కౌన్సిల్ సమావేశం

మొదటి పేజీ తరువాయి

అయినా సమావేశం గందరగోళంగా మారడంతో ఐదు నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం సమావేశం ప్రారంభం కాగానే వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించి దాని ప్రకారం నూతన పింఛన్లు ఆరు నెలలకు ఒకసారి మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో భర్త చనిపోయితే భార్యకు పింఛన్లు ఇచ్చారని, మిగిలిన ఎటువంటి వికలాంగ, వృద్ధాప్య పింఛన్లు నూతనంగా మంజూరు చేయలేదని తెలిపారు. అనంతరం అజెండాలోని మొదటి అంశాన్ని చదవడం ప్రాంరభించారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటికలను వారానికి ఒకసారి బాగు చేయించాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ మొగల్ అహ్మద్ బేగ్ కోరారు. సిబ్బంది కొరత ఉందని, నూతనంగా కార్మికులను తీసుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, అది పూర్తిగానే స్మశాన వాటికలను బాగు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు తెలిపారు.

### సమస్యలపై కౌన్సిలర్ల ఏకరువు..

పట్టణంలో కుక్కల సమస్య అధికంగా ఉందని, పారిశుధ్య నిర్వహణ పడకేసిందని, వార్డుల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, మట్లపూడి సంధ్యారాణి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, మల్లిబోయిన సువర్ణరేఖాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. నిర్దిష్ట ప్రణాళికతో అభివృద్ధి పనులు జరిగే విధంగా చూడాలని సూచించారు. అలాగే కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ప్రకాశం రోడ్డులోని ప్రధాన రహదారిపై పెద్దగుంతలు ఏర్పడటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని,వాటిని పూడ్చాలని కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, మల్లిబోయిన సువర్ణరేఖదేవిలు కోరారు. నాలుగు సార్లు టెండర్లు పిలిచిన ఎవరు ముందుకు రాలేదని ఎంఈ శ్రీకాంత్ తెలిపారు. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని వెంటనే వాటిని పూడ్చాలని వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ సూచించారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ రాధిక ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు

# సారస్‌లో ఆహార పదార్థాల ఘుమఘుమలు

మొదటి పేజీ తరువాయి

నిలయంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, సెర్ప్ డైరెక్టర్ సుధాకర్, డి.ఆర్.డి.ఏ సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్, డి. పి.యం అశోక్, ఎల్.డి.ఎం మహిపాల్ రెడ్డి, నగర పాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామి రెడ్డి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు నరేందర్, పంకజ్ కుమార్, తహసిల్దార్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

మొదటి పేజీ తరువాయి

శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ సువిశేషా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.



# వార్డ్‌ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కెవిపి కాలనీ, కోదండరామయ్య నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తీ చేయడం అతి ముఖ్యమని, పనుల జాప్యం వలన ప్రజల రాకపోకలతో పాటు చుట్టుపక్కల వారికి కూడా ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. ప్రతి పనిని నిర్దేశిత గడువు మేరకు అయ్యేలా ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు భాధ్యత తీసుకోవాలన్నారు. సిసి రోడ్లు, డ్రైన్ల క్యూరింగ్ పై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నిర్మాణ అనంతరం వ్యర్థాలలను సదరు కాంట్రాక్టరే తొలగించాలన్నారు. కేవిపి కాలనీ మెయిన్ రోడ్ లో చేపట్టిన కల్వర్ట్, తదుపరి రోడ్ ఏర్పాటు కూడా పూర్తి అయినందున, తదుపరి లెవలింగ్ చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. గడ్డిపాడు రైల్వే గేటు నుండి ఇన్నర్ రింగ్ రోడ్ లో సెంట్రల్ డివైడర్, రోడ్ వెంబడి మొక్కలు నాటాలని పార్క్ సిబ్బందిని, హోర్డింగ్స్, బోర్డ్ లను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శిల్పారామం దగ్గర పచ్చదనం పెంపుకు చేపట్టిన పనులను వేగంగా చేయాలని, ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్3 మార్గంలో రోడ్ కి ప్యాచ్ వర్క్ లు చేపట్టాలని ఏఈ, డిఈఈలను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ ఎన్.బాలాజీ, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, డిఈఈలు వెంకటరమణ, రమేష్, ఎస్ఎస్ లు ఐజాక్, సాంబయ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పలు చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

**కొల్లిపర, మేజర్ న్యూస్:** చోరీ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేసిన తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్, కొల్లిపర ఎస్ఐ ఎన్ సి ప్రసాద్, సిబ్బందిని జిల్లా రేపు వకుల్ జిందల్ అభినందించారు. కొల్లిపర మండలం మున్నంగిలో ఈ నెల 19 న మర్రి శివగోపి ఇంటిలో చోరి జరిగింది. ఈ చోరీ కేసులో కొల్లిపర పోలీసులు డీఎస్పీ బి జనార్ధనరావు, రూరల్ సీఐ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పెనుగొండ మల్లిఖార్జున ను అదుపులోకి తీసుకుని విచారించగా పలు చోరీలు చేసినట్లు నిందితుడు పోలీసులకు తెలిపారు. వరుస దొంగతనాలు జరిగిన కేసులపై వెంటనే స్పందించి పది రోజుల్లో చేపచక్యంగా నిందితులను అరెస్టు చేసి, వారీ నుండి సొత్తు రికవరీ చేసినందుకు అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందించారు. బుధవారం గుంటూరు జిల్లా ఏసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెనాలి డీఎస్పీ జనార్ధనరావు, రూరల్ సీఐ నాయబ్ రసూల్, కొల్లిపర ఎస్ఐ ప్రసాద్, ఏఎస్ఐ ఏ పోతురాజు, కానిస్టేబుల్లు టి రామకోటేశ్వరరావు, ఎం. కూర్మరావ్ ,ఎన్ పోతురాజు లను జిల్లా ఎస్పీ గోకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు.

### నూతన సంవత్సర వేడుకలు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు :- ఎస్సై

**కారంపూడి మేజర్ న్యూస్ :-**పల్నాడు జిల్లా కారంపూడి పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను అత్యంత క్రమశిక్షణతో, చట్టానికి లోబడి జరుపుకోవాలని కారంపూడి ఎస్సై స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూనే, భద్రతా పరమైన అంశాలపై హెచ్చరికలు జారీ చేశారు.

### ముందస్తు పింఛన్లతో పల్లెల్లో హర్షం: మాజీ సర్పంచ్ బ్రహ్మారెడ్డి




**కారంపూడి మేజర్:-**గడువు కంటే ముందే పింఛన్లను పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ మానవీయ కోణానికి నిదర్శనమని గాదెవారిపల్లి మాజీ సర్పంచ్ దోర్నాల బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం కారంపూడి మండలం గాదెవారిపల్లిలో జరిగిన పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొని, లబ్ధిదారులతో ముచ్చటించారు. నూతన సంవత్సర కానుకగా ముందస్తుగా నగదు అందజేయడంపై గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ సొమ్మును చేరుస్తున్నాం: జూలకంటి



**కారంపూడి మేజర్ న్యూస్ :-** కారంపూడి లో బుధవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులకు కొండంత ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ సొమ్మును చేరుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## బిఎస్ ఎన్ ఎల్ రూ.1 తో 30 రోజులు ప్లాన్




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర 2026 సందర్భముగా భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ బి.యస్.యన్.యల్ జనవరి 01 నుండి జనవరి 31, 2026 వరకు ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఎఫ్ అర్ సి -1 ఫ్రీడమ్ ప్లాన్ మళ్లీ ప్రారంభించబడింది. కేవలం రూ.1తో 30 రోజుల వ్యాలిడిటీ కలిగిన ఈ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, రోజుకు 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజీలు మరియు ఉచిత సిమ్ కార్డు అందించబడుతుంది. ఈ ఆఫర్ ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా వర్తిస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ సప్పరపు శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. సిమ్ కార్డు కావలసిన వారు తమ దగ్గరలోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## ఘనంగా కళా వాచస్పతి కొంగర జగ్గయ్య శత జయంతి వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని నిమ్మగడ్డ ఫౌండేషన్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో కొంగర జగ్గయ్య శతజయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎం శ్రీధర్ ,మండల విద్యా వనరుల అధికారి కాజా శ్రీనివాసరావు హాజరుకాగా ,జగ్గయ్య సాహిత్య పరులు మన్నే శ్రీనివాసరావు అధ్యక్షులుగా విశ్రాంత. ప్రొఫెసర్ లలితానంద ప్రసాద్, బొల్లి ముంత కృష్ణ ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో పింఛన్లు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్** పట్టణంలోని ఒకటో వార్డులోని వైఎస్ఆర్ కాలనీలో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 65 మందికి పైగా పెన్షన్లు సచివాలయం సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ పింఛన్లు అందించారు. . ప్రతినెల ఒకటో తారీకు సిబ్బంది వచ్చి తలుపులు కొట్టి మాకు పెన్షన్లు ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందని పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. ఒకటో తారీకు సెలవు అయితే ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేయడం కాలనీలో అవసరమైన వసతులు కల్పించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# రైతులు సరైన పోషక యాజమాన్యం చేపడితే రబీ పంటలలో అధిక దిగుబడులు సాధించవచ్చు - ఎం ఏ ఓ ఆర్ విజయబాబు





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**దుగ్గిరాల మండల పరిధిలోని రైతులు రబీ పంటలలో సరైన పోషక యాజమాన్యం చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు అన్నారు .మండలంలో అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న ,తెల్లజొన్న పంటల ను సాగు చేస్తున్నారని పోషక యాజమాన్యంలో భాగంగా నత్రజని, భాస్వరం ,పొటాష్ ఎరువులు ఉపయోగించాలని అన్నారు. జింక్ లోపం సరిచేస్తూ సమకాలీన చర్యలు చేపట్టాలని తెలియజేశారు .రైతులు విచక్షణారహితంగా నత్రజని ఎరువులు ను వాడటం వల్ల నేల చౌడు.బారిన పడుతుందని , కాండము తొలుచు పురుగు కత్తెర పురుగు ,. పొడ తెగులు వంటివి విజృంభించడం జరుగుతాయని అన్నారు. రైతు సోదరులు శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు ఎకరం మొక్కజొన్న పంటకు మూడు నుండి నాలుగు బస్తాల యూరియా ను వాడవలసి ఉందని అది కూడా మొదటిసారిగా 55 కిలోలు రెండో పర్యాయం 110 కిలోలు మిగతా భాస్వరం ఎరువు పొటాష్ ఎరువులలో కలిపి ఉపయోగిస్తే మొక్కకు పోషకాలు అందుతాయని అన్నారు. దుగ్గిరాల మండలంలో ఎరువులు సరిపడ ఉన్నాయని వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం, రైతు సేవా కేంద్రాలు ,లైసెన్స్ ఎరువుల డీలర్లు వద్ద రైతులకు అందుబాటులో 12 39.23 మెట్రిక్. టన్నుల యూరియాను అందించడం జరిగిందన్నారు. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా యూరియా అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఎరువుల అమ్మకాల పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అవకతవకలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని ఎంఏఓ ఆర్ విజయబాబు హెచ్చరికలు జారీ చేశారు .ఎరువుల విక్రయాలలో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ చేసిన అధిక ధరలకు విక్రయించిన ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985, నిత్యవసరాల వస్తువుల చట్టం. 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి విజయబాబు తెలియజేశారు .

# పేదలకు వరం.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం

### టిడిపి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అని టిడిపి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. జనవరి నెల 1వ తేదీన పంపిణీ చేయాల్సిన పెన్షన్ నగదును 2026 నూతన సంవత్సర సందర్భంగా కూటమి ప్రభుత్వం ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీ బుధవారం పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో గోపాలకృష్ణ థియేటర్ వద్ద గల నాపరాళ్ళ బజార్ నందు పోతినేని శ్రీనివాసరావు కమిషనర్ అలీమ్ భాష తో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. పోతినేని మాట్లాడుతూ, లబ్ధిదారుల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రతి నెల 1 వ తేదీ లేదా ప్రత్యేక పరిస్థితుల్లో ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయాలని నిర్ణయించడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. 14వ సచివాలయ పరిధిలో జి ఆర్ స్కూల్ వద్ద ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య పెన్షన్ నగదు పంపిణీలో పాల్గొన్నారు. అబద్దయ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఓ ప్రక్క అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరో వైపు సంక్షేమ పథకాలను పేదలకు చేర వేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు నిరంతరం పేద ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెదకూరపాడు లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**పెద్దకూరపాడు మేజర్ న్యూస్ :** వృద్ధులకు ,వికలాంగులకు, వితంతువులకు ఒంటరి మహిళలకు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు, ప్రతినెల ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ఈ నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందే పంపిణీ చెయ్యాలి అని కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిర్ణయించింది. శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశం మేరకు పెదకూరపాడు గ్రామములో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు ,జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ ,జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు ,హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ అందర్ ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు గళ్ళా బాబురావు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు, మరియు నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి, మేజర్ న్యూస్** తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలోని బుధవారం నిర్వహించిన పెన్షన్ కార్యక్రమం లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని పెన్షన్ల పంపిణీ చేశారు. తదనంతరం సభలో కూటమి ప్రభుత్వం 18 నెలలలో చేసిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు సూర్యదేవర వెంకటరావు, కనగాల శ్రీనివాసరావు, అనిల్. నలుకుర్తి విజయ. నలుకుర్తి అశోక్ బాబు, కూటమి బిజెపి పార్టీ నాయకులు వాసుదేవ నాయుడు. మంద జనార్ధన్, కరణం వెంకటేశ్వరరావు, కేసన కోటేశ్వరరావు, జొన్నాదుల మహేష్.,నల్లిబోయిన నాగేశ్వరరావు, కాపూరి చంద్రమోహన్, మహిళా నాయకులు బోయపాటి అరుణ, రమ్య, భావన, అన్నం పిన్నారావు, కుదరవల్లి శ్రీనివాసరావు, అంగలకుదురు గ్రామ కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ





**పెదకాకాని మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సరస్వతీ ఫౌండేషన్ చైర్మన్ సరస్వతి పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రమైన పెదకాకానిలో సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు తొలుత పెదకాకాని సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని కొనసాగించారు ఈ సందర్భంగా చైర్మన్ సరస్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు ఉన్న దాంట్లోనే మరొకరికి సహాయపడాలి అనే సంకల్పంతో ఈ సరస్వతి ఫౌండేషన్ ప్రారంభించడం జరిగిందని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా సంక్షేమ సహాయ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు సరస్వతీ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాల్లో తమను భాగస్వామ్యం చేయటం సంతోషంగా ఉందని పదిమంది పేదలకు చేయూతనివ్వడంలో ఆనందం ఉంటుందని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు బంగారు కుటుంబాల ఏర్పాటు కార్యక్రమం చేస్తుంటే దానికి సంఘీభావంగా స్వచ్ఛంద సేవా సంస్థలు పేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎస్సీ నాయకులు లింగంట సాల్మన్ రాజు మాట్లాడుతూ లూధరగిరి కాలనీకి చెందిన సరస్వతి తన సొంత నిధులతో సరస్వతీ ఫౌండేషన్ పేరిట పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం లూధర్ గిరి కాలనీవాసిగా తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలలో తాము కూడా భాగస్వాములు అవుతావని ఆయన అన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ దర్శి భాస్కరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే తెలుగుదేశం పార్టీకి చెందిన సరస్వతి ఎవరి సహాయాన్ని ఆశించకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చేయూతనివ్వడం సంతోషంగా ఉందని అన్నారు సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పక్క వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఒకరు మరొకరికి సహాయం చేసుకుంటూ పోతే రాష్ట్రంలో పేదరికమే ఉండదని అన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ ఆరిఫ్ మాట్లాడుతూ ఎస్సి, బిసి ఎస్టీ మైనార్టీ వర్గాలలో వెనకబడిన వారిని గుర్తించి వారి సంక్షేమం కోసం సరస్వతి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు పెదకాకాని గ్రామానికి చెందిన అగస్టీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో సరస్వతీ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ఆదర్శనగర్ లో ఘనంగా సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ సంబరాలు రెపరెపలాడిన ఎర్రజెండా



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల శివారు ఆదర్శనగర్ లోఘనంగా సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ సంబరాలురెపరెపలాడిన ఎర్రజెండాసిపిఐ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కాపర్తి వెంకటేశ్వర్లు జండావిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్రలో ఎన్నో సమస్యలపై అనేక పోరాటాలు జరిపిందన్నారు. అంతేకాకుండా పేద బడుగు బలహీనవర్గాల ఇళ్ల స్థలాల కోసశీ, బంజర భూములు పంచడంలో వీరోచిత పోరాటాలు చేసి అట్టడుగు వర్గాలకు చేయూతనందించటం జరిగిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 ఆర్భవించి దేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి కార్మికులకు కర్షకులను చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాటాలు రూపకల్పన చేసింది సిపిఐ అన్నారు. పిడుగురాళ్ల మండలంలోని ఆదర్శనగర్ లో ఇళ్ల స్థలాలు పంచి సుమారు 17 సంవత్సరాలు అయినప్పటికీ పేదలు ఇల్లు నిర్మించుకొని ఉంటుండగా ఆనాటి నుంచి ఈనాటికీ ఆకాలనీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇక్కడున్నటువంటి కొంతమంది పాలకులను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వ హయాంలో ఎన్నో దౌర్జన్యాలు, దాడులు జరిపి జేబులు నింపుకున్నారన్నారు. కానీ ఏ విధమైనటువంటి ఆసరా కల్పించలేకపోయారు. ఈ ప్రభుత్వంలోనైనా పాలకులు స్పందించి ఈ కాలనీని సందర్శించి మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో చొరవ చూపాలని ఆయన స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ శ్రీనివాస్, కోటేశ్వరరావు,కృష్ణ, జాను, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వం




**వినుకొండ మేజర్ న్యూస్ :** యార్డ్ కమిటీ చైర్మన్ మీసాల మురళి కృష్ణ యాదవ్వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామంలో బుధవారం డిసెంబర్ 31 నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒక రోజు ముందు గానే నిర్వహించిన సమాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమనికి జీ.వి.ఆంజనేయులు ఆదేశాలు మేరకు ముఖ్య అతిథిగా అధికారులు గ్రామ కూటమి నాయకులతో కలిసి పాల్గొని అర్హులైన పేదలకు పెన్షన్లు పంపిణీ చేసిన వినుకొండ మార్కెట్ కమిటీ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్. ఈ సందర్భంగా మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా 1వ తేదీ బదులు డిసెంబర్ 31వ తేదీన... ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏపీ కూటమి ప్రభుత్వం. 63.12 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రూ.2,743 కోట్లును విడుదల చేశారు అని తెల్లవారే అప్పటికి ఇంటి వద్దే పింఛన్ల పంపిణీకి పూర్తి చేస్తున్నారని కొత్త ఏడాది సందర్భంగా ఒక రోజు ముందే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పింఛను పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు సూచనలని ఈ సందర్భంగా తెలియజేసినారు. అలాగే వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి మన శాసనసభ్యులు చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. తొందరలోనే కొత్త పెన్షన్లు అర్హులైన అందరికీ మంజూరు అవుతాయన్నారు. ఇంకా వీరి వెంట నూజెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంగినేని బాబుయూనిట్ ఇన్చార్జి కుంట కోటిరెడ్డి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మోతాదుకు వీరాచారి మాదాల ఎలమంద కిష్టం నాగమల్లేశ్వరరావు బైలడుగు తులసి రావు మీసాల కృష్ణయ్య ఎస్సీ నాయకులు లక్ష్మయ్య యువ నాయకులు కంచుమాటి నరేష్ ప్రభుత్వ అధికారులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

## - క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపిడిఓ




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం జరిపే సంఘం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) అని దాచేపల్లి ఎంపిడిఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో యూటీఎఫ్ 2026 నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల్లో యూటీఎఫ్ బలమైన సంఘం గా ఆయన అభిప్రాయపడ్డారు. నిరంతరం పోరాటాలతో ఎన్నో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించారని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు, దాచేపల్లి మండల శాఖ కార్యదర్శి తగరం ఆనంద్ కుమార్, సీనియర్ సభ్యులు గుండా శ్రీనివాసరావు, మోజేస్, నాగుల్ మీరా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పసుపు, కుంకుమ, లడ్డు ప్రసాదం పంపిణీ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఈనెల 20వ తేదీన పిడుగురాళ్ల పట్టణం జానపాడు రోడ్డులో నిర్వహించిన "శ్రీ శ్రీనివాస కళ్యాణం" మహోత్సవం సందర్భంగా, స్వామి వారి తలంబ్రాలు, పసుపు కుంకుమ, లడ్డు ప్రసాదం, స్వామి వారి కళ్యాణ ఫోటో, నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. పట్టణంలోని 2026 కొత్త ప్యాకెట్ క్యాలెండరును గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్నీ మండలాల పరిధిలోని గ్రామాలలోని కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగే కార్యక్రమంలో భాగం గా పట్టణంలోని 21వ వార్డులో ప్రతీ ఇంటికి పార్టీలకతీతంగా స్వామి వారి ప్రసాదం పంపిణీ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో 21వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ గోపాలకృష్ణకు ఏపీయూడబ్ల్యూజే సత్కారం

**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి మండల తహసిల్దార్ కేవీ గోపాలకృష్ణ ను ఏపీయూడబ్ల్యూజే బృందం బుధవారం అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసలు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. పునర్ నిర్మించిన తహసీల్దార్ కార్యాలయానికి ఐ ఎస్ వో గుర్తింపు అందుకోవడం పట్ల ఏపీయూడబ్ల్యుజె తెనాలి శాఖ తరపున తహసిల్దార్ గోపాలకృష్ణ ను సత్కరించారు.



# పాడి పరిశ్రమతో ఆర్థిక చేయూత డిపిఎం శ్రీనివాసరావు

**ముప్పాళ్ళ మేజర్ న్యూస్ :** పొదుపు సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపడేందుకు పాడి పరిశ్రమతో ఆర్థిక చేయూత లభిస్తుందని డీపి ఎం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వెలుగు డిఆర్డిఏ కార్యాలయంలో పొదుపు సంఘాల సభ్యులతో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమానికి ఏ పి యం బాలస్వామి అధ్యక్షత వహించారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అక్షరాస్యతను సాధించాలన్నారు. కార్యక్రమంలో వాసు బాబు, సీసీలు, తదితరులున్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

– నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త సంవత్సరంలో సాధించాల్సిన పురోగతిపై దృష్టి సారించాలి. మునిపెన్నడూ లేని విధంగా కొత్త కంపెనీలు రావటం, ఉపాధి కల్పన, అమరావతి నిర్మాణం వంటి వాటితో రాష్ట్రం పున:నిర్మాణం జరుగుతుంది. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యి ప్రజలకు సంక్షేమం చేరువవుతుంది. పలనాడులో జాతీయ రహదారులు కొత్తవి నిర్మాణం కాబోతున్నాయి. జలజీవన్ మిషన్ పట్టాలెక్కింది. పారిశ్రామిక వాడగా పల్నాడు మారాలి, వరికెపూడిసెల నిర్మాణానికి కొత్త సంవత్సరంలో శంకుస్థాపన జరగబోతుందని ఆకాంక్షిస్తు న్నాను. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, అన్ని పనుల్లో శుభాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

## పల్నాడు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– ప్రభుత్వ చీఫ్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం ప్రజలకు 2026వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం,వెలుగులు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటూ.. పల్నాడు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు... నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటాను.విజ్ఞప్తి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు దయచేసి శాలువాలు, బొకేలు, పుష్ప గుచ్ఛాలు, అలాగే నోట్ పుస్తకాలు, పెన్నులు లాంటివి తీసుకురావద్దని విజ్ఞప్తి.నాపై గౌరవమున్న ప్రతి ఒక్కరూ ఈ సూచన పాటించవలసిందిగా కోరారు.

## ఆర్టీసీ లో రామారావు సేవలు అమోఘం, ఆచర్వనీయం



**పాత గుంటూరు మేజర్ న్యూస్ :** 39 సంవత్సరాలు ఆంధ్ర రోడ్డు రవాణా సంస్థలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఆర్టీసీ కి సేవలందించిన గుడివాడ రామారావు సేవలు అమోఘం, ఆచర్వనీయమని పలువురు ఆర్టీసీ అధికారులు కొనియాడారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గుడివాడ రామారావు పదవీ విరమణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1986లో తెనాలి డిపోలో డ్రైవర్గా విధుల్లోకి చేరిన రామారావు అంచెలంచెలుగా ఎదిగి 2015లో ఆర్టీసీ కంట్రోలర్ గా పదోన్నతి పొందారు. అనంతరం వివిధ హోదాల్లో పనిచేసి ఆర్టీసీ కి అందించిన సేవలు హర్షణీయమని పేర్కొన్నారు. సంస్థలో ఒక క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా విధులు నిర్వహిస్తూ అందరికీ తలలో నాలుకగా ఉంటూ, అందరి చేత మన్ననలను పొందిన గుడివాడ రామారావు అభినందనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి డి.సామ్రాజ్యం, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సాంబశివ, ఆర్టీసీ కాంట్రాక్టర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, కంట్రోలర్లు, సిబ్బంది,బంధు,మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు. పదవీ వివరణ సందర్భంగా మహిళా స్వీపర్లకు రామారావు దుస్తులను అందజేశారు.అనంతరం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా బస్టాండ్లో పని చేసే స్వీపర్లు, తోటి ఉద్యోగులు, సిబ్బంది తమ బాధను వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణ, నిబద్ధత, కలిగిన యూనియన్ ఏపీయూడబ్ల్యూజే ఒక్కటే : ప్రత్తిపాటి





**యడ్లపాడు మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన యూనియన్ ఒక్క ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని చిలకలూరిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఏపియూ డబ్ల్యూజేనూతన కార్యవర్గం ఎన్నిక ఇటీవల జరుగగా కార్యవర్గసభ్యులు బుధవారం మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ మరియు సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు ముందుగా తెలియజేశారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి నూతన ముఖ్య సలహాదారుడు బాబూజీ రావు (ఆంధ్రజ్యోతి ఇన్చార్జ్), గౌరవ అధ్యక్షులు కాట్రు శ్రీనివాసరావు (సాక్షి), అధ్యక్షులు పావులూరి బ్రహ్మానందం (బుజ్జి), (ఆంధ్రజ్యోతి), కార్యదర్శి ఉప్పల బాలు (టీవీ9), కోశాధికారి చుక్కా విజయ్ కుమార్ (ప్రతినిధి తెలుగు దినపత్రిక ఇంచార్జ్), ఉపాధ్యక్షులు పుల్లగూర ప్రసన్నకుమార్ (సూర్య ఇంచార్జ్), జాయింట్ సెక్రటరీ దోరడ్ల మల్లికార్జునరావు (సూర్య పేపర్) లను ప్రత్తిపాటి ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధత, విశ్వాసం మరియు నమ్మకంతో కూడిన యూనియన్ ఒక్క ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ అని పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ లో ఉన్న ప్రముఖ దినపత్రిక మరియు ప్రముఖ టీవీ చానల్స్ లో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులు ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు గళమె త్తుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలను తీర్చడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషిస్తారని ప్రత్తిపాటి తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ యూనియన్ లో ఉన్న సీనియర్ పాత్రికేయులు ప్రతి ఒక్కరూ నాకు సుపరిచితులని ప్రతి ఒక్కరిని నిత్యం పలకరిస్తూ వారు రాసే ఎన్నో కథనాలని చూస్తూ సమాజం పట్ల వారికున్న బాధ్యతాలను వారు ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా టీవీ చానల్స్ ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ సమాజమే నా ఇల్లు ప్రజలే నా కుటుంబం అనేట్టుగా ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ లో ఉన్న ప్రతి ఒక్కరూ వ్యవహరిస్తారని ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 60 సంవత్సరాల అనుభవం ఉన్న ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ లాంటి యూనియన్ లో ఉండడం వల్ల ప్రతి ఒక్క జర్నలిస్టు సమాజంలో ఎలా మెలగాలి అనేది యూనియన్ నే నేర్పిస్తుందని ప్రత్తిపాటి కొనియాడారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని కలిసిన వారిలో సీనియర్ పాత్రికేయులు ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ పుల్లగూర భక్తవత్సలరావు (99 టీవీ), షేక్ జిలాని (సాక్షి పత్రిక ఇన్చార్జ్) బాబుజీ రావు (ఆంధ్రజ్యోతి ఇన్చార్జ్), మల్లికార్జునరావు (ఈనాడు ఇంచార్జ్), అబ్దుల్ సత్తార్ (ఆంధ్రప్రభ ఇంచార్జ్), విజయ్ కుమార్ (ఈనాడు టౌన్), వెంకటరాం ప్రసాద్ (ఆంధ్రప్రభ), సుదీర్ (సాక్షి టౌన్), అల్లాభక్షు (విశాలాంధ్ర), విజయ్ కుమార్ (ప్రతినిధి దినపత్రిక ఇంచార్జ్), శివ బాబు (రేపటి కోసం), వెంకట్ (సీఎం వాయిస్), మల్లికార్జున్ రావు (ఈ టీవీ), శేషగిరిరావు (సి వి ఆర్ న్యూస్), బాలు (టీవీ 9), జగదీష్ (టీవీ 5), మధు (సిక్స్ ౹౨), భక్తవత్సలరావు (99 టీవీ), కోటేశ్వరరావు (ప్రైమ్ 9 ౹౨), మనోజ్ (స్వతంత్ర టీవీ), వాసు (మహా టీవీ), మురళీకృష్ణ (హెచ్ ఎం టీవీ ), ఫక్రుద్దీన్ సత్యనారాయణ (వై కె టీవీ), బుచ్చిబాబు (సి సి టీవీ), శ్రీనివాసరావు (సాక్షి నాదెండ్ల), నారాయణస్వామి (ఆంధ్రజ్యోతి నాదెండ్ల), వెంకట్రావు (ఆంధ్రప్రభ నాదెండ్ల), మస్తాన్ వల్లి (ప్రజాశక్తి నాదెండ్ల), ప్రసన్న కుమార్ (సూర్య ఇంచార్జ్), కిషోర్ (శ్రేష్ట భారతి నాదెండ్ల), నాగయ్య (వనిత నాదెండ్ల), హసన్ వలి (సాక్షి ఎడ్లపాడు), బ్రహ్మానందం (ఆంధ్రజ్యోతి ఎడ్లపాడు), వెంకట్రావు (ఈనాడు ఎడ్లపాడు) శ్రీధర్ (వార్త ఎడ్లపాడు), ఆరుమల్ల నాగచౌదరి (ఆంధ్రప్రభ ఎడ్లపాడు), మల్లికార్జున్ రావు (ఎన్డిపి సూర్య), వైవి రమేష్ (ఆంధ్రభూమి), రామారావు (ప్రజాశక్తి) శ్రీనివాసరావు (విశాలాంధ్ర), పోపూరి నాగచౌదరి (ఆంధ్రపత్రిక) , చిలకలూరిపేట నియోజకవర్గంలోని చిలకలూరిపేట అర్బన్, చిలకలూరిపేట రూరల్ మండలం, నాదెండ్ల మండలం, ఎడ్లపాడు మండలంలోని ప్రముఖ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## వార్ధక్యానికి, వైకల్యానికి... "ఎన్టీఆర్ భరోసా"

### పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** వృద్ధులకు, దివ్యాంగులకు ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా జీవన భద్రతను కల్పిస్తోందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువురి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని 13 వ వార్డు లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలల వేసి నివాళులర్పించారు. అనంతరం దరువూరి ఇంటింటికి నడుచుకుంటూ, ఉత్సహంగా పాల్గొని ఎన్టీఆర్ పింఛన్లు పంపిణి చేసారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆనందంగా జీవించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నారు. పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ ఫించను కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి ఆడపడుచుల కన్నీళ్లు తుడిచి ధైర్యాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని వివరించారు. నూతనగా ఎన్నిక కాబడిన జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు కి, అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య ని వార్డు నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గన్నమనేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఆ ఇంట ముందే విరిసిన నవ వసంతం

### కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కొత్త సంవత్సరం వేళ.. అందరూ అత్యంత ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమౌతున్న సమయం.. కానీ కోబాల్డ్‌పేటలోని ఓ కుటుంబం మాత్రం ఇవేమీ పట్టనంత పుట్టెడు శోకంలో మునిగి ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన మద్దు సూరి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో పూర్తి నిరాశ, నిస్పృహలకు లోనైన ఆ కుటుంబానికి శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కొండంత అండగా నిలిచారు.స్థానిక కార్పొరేటర్ బూసి రాజలత, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బత్తుల దేవానంద్ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి బుధవారం స్వయంగా వారి ఇంటికి వెళ్ళి వారిలో మనోధైర్యం నింపారు. కుటుంబ సభ్యులతో మమేకమై స్వాంతన చేకూర్చారు. ప్రమాదం జరిగిన తీరుతెన్నులు, గాయాల తీవ్రత గురించి ఆరా తీసి ఆర్థిక సాయం అందించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఏకంగా తమ ఇంటికే రావడంతో.. ఆ ఇంట నవ వసంతం ముందే విరిసినట్లైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా ఒక కన్ను అయితే కార్యకర్తలు మరో కన్ను అని వ్యాఖ్యానించారు. అందుకే తమ అధినేత ఇటు కార్యకర్తల క్షేమంతో పాటు అటు ప్రజల సంక్షేమానికి సంయుక్తంగా పెద్ద పీట వేస్తుంటారని తెలిపారు. ఆయన ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా తామంతా కూడా కార్యకర్తల కష్టసుఖాలలో ఎళ్ళవేళలా తోడు నీడగా ఉంటున్నట్లు చెప్పారు. నిత్యం జగన్ అడుగుజాడల్లో నడిచే తనకు పార్టీనే కుటుంబమని.. కార్యకర్తలే కుటుంబ సభ్యులని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ నాయకులు ఓర్చు శ్రీనివాసరావు, ఆలా కిరణ్, మాదాసు భాగ్యారావు, సింగు నరసింహారావు, రబ్బానీ, కౌండిన్య, రాయప్ప, విజయ, బోడయ్య, బ్రహ్మం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల చెరువులో భూమి రీ సర్వే




పిడుగురాళ్ల మేజర్ న్యూస్ డిసెంబర్ 31 : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల రూరల్ మండలం తుమ్మలచెరువు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీ సర్వే లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిడుగురాళ్ల తహసిల్దార్ మధుబాబు ఈ సభకు అధ్యక్షత వహించి గ్రామ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ పట్టా భూమి రీ సర్వే ఎంతో విలువైన కార్యక్రమశీ అనీ ఇది పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమానికి వ్యవసాయదారులు తమ పూర్తి మద్దతు తెలపాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉద్భవించినట్లయితే తహసిల్దార్ కార్యాలయానికి తెలియపరచాలని కోరారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు విఆర్ఓ, రెవిన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**కారంపూడి మేజర్ న్యూస్** :-తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానంతో గుర్తింపు ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను వివరించి, స్దానిక సమస్యలను యాప్ ద్వారా పార్టీకి తెలియజేయలని బ్రహ్మారెడ్డి అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది జూలై మాసంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కార్యకర్తల సమిష్టి కృషితో మాచర్ల నియోజకవర్గం టాప్ -5 లో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు.

# మండలం లో ఎన్టీఆర్ ఫెన్షన్ పంపిణీ. యం.పీ.డి.వో



**మాచవరం,మేజర్ న్యూస్** మండలం లో ఎన్టీఆర్ ఫెన్షన్ పంపిణీ చేయటం జరిగిందని యం.డి.వో విస్తు చిరంజీవి అన్నారు.ఎన్టీఆర్ పెన్షన్ పథకం అమలులో భాగంగా, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మాచవరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బీజేపీ మండల కన్వీనర్ పెరుగు రామయ్య అన్నారు. తురకపాలెంశ్రీకార్యక్రమంలో మండల తెలుగు యువత షేక్ . హస్సన్వలి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తున్నాయని, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువు లకు,ఎన్టీఆర్ పెన్షన్ పథకం ఎంతో దోహదపడుతోందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, టీడీపీ మండల నాయకులు, కూటమి నాయకులు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండల గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్** :దుగ్గిరాల మండల గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను పంపిణీ చేశారు .ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని గ్రామాల్లోని లబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి అర్హులైన పింఛన్దారులకు నగ దు ను పంపిణీ చేశారు .కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, ఏఎంసి చైర్మన్. ఉన్నం ఝాన్సీ రాణి టిడిపి అధ్యక్షురాలు కే సం నేని శ్రీ అనిత, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,వల్లూరు నరసింహారావు ,ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ,డిప్యూటీ ఎంపీడీవో కే జే నెహ్రూ ,ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తెనాలి మురళి, వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మండల పరిధిలో 9.025 పెన్షన్లకు గాను మూడు కోట్ల 85 లక్షల 11 వేల రూపాయలను పంపిణీ చేయడంతో. 9 5శాతం పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# పింఛన్ దారులకు ముందుగానే పండుగ : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** పింఛన్ దారులకు ఒక రోజు ముందుగానే పండుగ వచ్చిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆలీనగర్ లో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పింఛన్ దారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్రంలో సీఎం ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ దారులకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్లు పెంచారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా వెయ్యి రూపాయలు పింఛన్లు పెంచిన ఘనత తమకే దక్కుతుందని చెప్పారు. దీంతోపాటు వ్యాధిగ్రస్తులు, వికలాంగులకు సైతం పింఛన్లు పెంచామన్నారు. గతంలోనూ రూ.200 నుంచి 2 వేల రూపాయలకు పింఛన్ పెంచిందీ తెలుగుదేశం పార్టీనేనని గుర్తు చేశారు. ఈ రోజున రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్నామని, సంక్షేమాన్ని ఇంటి వద్దకే తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షలకుపైగా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేవలం పింఛన్ దారులకు మేలు చేయడమే కాకుండా రాష్ట్రంలో యువత భవితకు బంగారు బాటలు వేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## రాక్షస పాలన నుంచి సంక్షేమ పథం వైపు

### అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందిస్తున్నాం: శాశనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ రాక్షస పాలన నుంచి కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పదం వైపు రాష్ట్రం పయనిస్తుందని, అభివృద్ధితో కూడిన సుపరిపాలనను అందిస్తున్నామని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని వెన్నాదేవి వావిలాల నగర్లో ఎన్టీఆర్ భరో భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.ముందుగా ఆయన ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు పిన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం గత 18 నెలల్లో చేసిన సంక్షేమ పథకాలను ఏకరు పెట్టారు. లబ్ధిదారులను పలకరించి, పరామర్శించారు. “పింఛన్ ఎలా ఉపయోగపడుతుంది అంటూ “ఆరా తీశారు. వారి సమాధానం తో సంతృప్తి చెందారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## సౌపాటి శ్రీధర్ మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన..... వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చింతలపూడి. మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్** పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సౌపాటి శ్రీధర్ మాతృమూర్తి పరమపదించిన విషయం తెలుసుకొని పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ వారి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించరు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు కూచిపూడి మరియరాణి, రుద్రపాటి నాగేశ్వరరావు, ప్రచార విభాగం అధ్యక్షులు తురుమెళ్ళ రాజశేఖర్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ తుపాకుల గోవర్ధన్, జూపూడి గ్రామ సర్పంచ్ వెలిశర్ల ప్రసాద్,పచ్చలతాటిపర్రు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లెద్దు డేవిడ్ , పచ్చలతాడి పర్రు గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు పెరికల. చైతన్య, మునిపల్లె గ్రామ పార్టీ కార్యదర్శి దేవరపల్లి వర కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ పై చర్యలు తీసుకోవాలి



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ ర్ అన్వేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు షేక్ సుభాని డిమాండ్ చేశారు. సీత ,ద్రౌపదిని ఉద్దేశించి వివాదాస్పద అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. గతంలో అన్వేష్ ముస్లింలను ,మహమ్మద్ ప్రవక్తను ,పవిత్ర ఖురాన్ మీద అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని గుర్తుచేస్తూ కులమతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అమానుషమని అన్నారు. నాడు ముస్లింల మనోభావాలను ,నేడు హిందూ మనోభావాలను దెబ్బతీసిన అన్వేష్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని , ఇ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్వేష్ ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేదల సేవలో దూసుకుపోతున్న డబుల్ ఇంజన్ సర్కార్ : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ మేజర్ న్యూస్ :అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనిస్తున్న వినుకొండఏడాదిలో వినుకొండ అభివృద్ధి, సంక్షేమానికి 1133 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం. నియోజకవర్గంలో చేపట్టిన బ్రిడ్జిలు, రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి పథకాల పనులు.రాష్ట్రంలోని పేదల సేవలో డబుల్ ఇంజన్ సర్కార్ డబల్ స్పీడ్ తో దూసుకుపోతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జిబి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని సీతయ్య నగర్ లో బుధవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అనంతరం చీఫ్ విప్ జీవి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ తదితర ఎన్నో సంక్షేమ పథకాలతో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదలను ఆదుకోవడం జరిగిందన్నారు.ఏడాది కూటమి పాలనలో వినుకొండ నియోజకవర్గానికి అభివృద్ధికి 451.96 కోట్లు, సంక్షేమానికి 681. 35 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 35.98 కోట్ల రూపాయల నిధులతో వినుకొండ మండలం అందుకుల కొత్తపాలెం, నూజెండ్ల మండలం పువ్వాడ వద్ద బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 65.04 కోట్లతో పంచాయతీరాజ్ ద్వారా నియోజకవర్గంలో 14 తారు రోడ్లు వేయడం జరిగిందని, ఆర్ అండ్ బి ద్వారా 20.69 కోటతో ఐదు మండలాల్లో 34 తార్ రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పల్లె పండుగ పథకం ద్వారా పంచాయతీరాజ్ పరిధిలో 15.87 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్లు, 195 పనులు జరుగుతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ 11 ద్వారా 26 చోట్ల 12.02 కోట్లతో త్రాగునీటి పైపులు నిర్మాణం చేపడం జరిగిందన్నారు. వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు 210 కోట్లు నిధులు తీసుకురావడం జరిగింది అన్నారు. ఇలా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో 451.96 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. వినుకొండ నియోజకవర్గంలోని 91671 రైతులకు 63.08 కోట్లుతో అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. 941 మంది పేదలకు 5.13 కోట్లతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. వినకొండ లో అన్నా క్యాంటీన్ కు ఏడాదికి 15 కోట్లతో పేద ఆకలి తీరుస్తుందని, నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా ద్వారా 1010 మంది నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గంలోని 32317 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇప్పించడం జరిగిందని, 4335 డ్వాక్రా సంఘాలకు 254.25 కోట్లతో లింకేజీ రుణాలు, 40238 మంది నియోజకవర్గంలోని లబ్ధిదారులకు 211.08 కోట్ల నిధులతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా వేలాదిమంది కూలీలకు పని కల్పించడం, అంగన్వాడీల ద్వారా పిల్లలకు, బాలింతలకు గర్భవతులకు పోషకాహారం అందించడం, స్కూలు కాలేజీల్లో మధ్యాహ్న భోజనం కొనసాగించడం, రైతులకు పనిముట్లు, రాయితీ రుణాలు, మినీ గోకులాలు, మహిళలకు కుట్టు మిషన్లు, నిరుద్యోగులకు ఇండస్ట్రీ రుణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అందించి కూటమి ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అప్పులు, అబద్దాలతో అణచివేచి విధ్వంసాన్ని సృష్టించి తప్పుడు కేసులతో అరాచక పాలన సాగించిందని చీఫ్ విప్ జీవి ధ్వజమెత్తారు. ప్రజా వేదిక నుండి జగన్ ప్రభుత్వం విధ్వంసం సృష్టించిందని, మూడు రాజధాను లంటూ మూడుముక్కలాటాడి రాష్ట్ర ప్రజల కష్టాలు కన్నీళ్లు మిగిల్చారన్నారు. రాచక పాలనతో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పారిపోయాయని, యువతకు గంజాయి ఇచ్చి జీవితాలు నాశనం చేశారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు ఎంతో విజయవంతమైందన్నారు. 70 వేల కోట్లతో సూపర్ సిక్స్ పథకాలు దేశంలోనే సూపర్ హిట్ అయ్యాయని



ఆయన కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబులు రాత్రిపవళ్ళు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. 18 నెలల్లో 13 లక్షల కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అగ్రిమెంట్ కుదిరించారని, దీని ద్వారా ఎనిమిది లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం జరుగుతుందని ఇది దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమన్నారు. 10లక్షల కోట్లు అప్పులు ఉండి కూడా ప్రభుత్వం 2వేలు పెన్షన్ 4వేలు, వికలాంగుల పెన్షన్ 3వేల నుండి 6 వేల కు పెంచి ప్రతి నెల సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ విదిగా అందజేస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి- సంక్షేమం ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అమరావతిలో రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర సాధనకు సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని అందుకు రాష్ట్ర ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు.వినుకొండలో ఎస్ఎస్పి స్థలంలో అభివృద్ధి పనులు, ఘాట్ రోడ్డు నిర్మాణం, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం, పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకం తదితర అభివృద్ధి కార్యక్రమాలు మూడేళ్లలో పూర్తిచేసి వినకొండ ప్రజలకు అంకితం చేస్తానని చీఫ్ విప్ జీవి ఆయన హామీ ఇచ్చారు.

# వైసీపీ నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలినగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:.రాజకీయంగా తమ ఉనికిని కాపాడుకోవడానికే వైసీపీ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారు తప్ప, వారికి నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర విమర్శించారు. వైసీపీ నాయకులు శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణం పై మంగళవారం పత్రికా ముఖంగా చేసిన ఆరోపణలను మేయర్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపి 5ఏళ్ల పాలనను తిరస్కరించి, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అధికారాన్నిచ్చారన్నారు. వైసీపి నాయకులు సంస్కారం లేకుండా ఇష్టం వచ్చినట్లు అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడుతున్నారన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసి అడ్డుకోవాలని చూసినా, శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం నిర్దేశిత సమయానికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విద్యావంతులు, సంస్కారవంతులని ఎన్నో సంస్థలను ఏర్పాటు చేసి ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్నారన్నారు. అటువంటి వ్యక్తి నేడు గుంటూరు ఎంపిగా గెలిచి, కేంద్ర మంత్రి అయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన 18 నెలల అనతి కాలంలోనే గుంటూరు అభివృద్ధికి రూ.5 వందల కోట్లు కేంద్ర నిధులను తెచ్చారన్నారు. సదరు నిధులతో రానున్న కాలంలో నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి నందివెలుగు రోడ్డులో ఎంతో కాలంగా నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులు, శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం, ఇన్నర్ రింగ్ రోడ్డులోని బ్రిడ్జ్ నిర్మాణానికి, పలకలూరు బ్రిడ్జ్ నిర్మాణానికి మరియు మిర్చ్ యార్డ్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారని తెలియచేశారు. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు అన్నివిభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేస్తున్నారన్నారు. శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం 2027 మార్చి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెస్తామన్నారు.నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు గుంటూరు రూరల్ మండలంలోని గ్రామాలను విలీనం చేయాలని ప్రతిపాదించారని, సభ్యులు అభిప్రాయాలు తీసుకున్న అనంతరం ఈ 11 గ్రామాలతో పాటు నగరానికి దగ్గరగా ఉన్న మరో 7 గ్రామాలను కలిపి మొత్తం 18 గ్రామాలను విలీనం చేయుటకు మెజారిటీ సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ముఖ్యమంత్రివర్యులు గ్రేటర్ విజయవాడ దిశగా అడుగులు వేస్తున్నారని, అలాగే గ్రేటర్ తిరుపతి అని ప్రతిపాదనలు చేస్తున్నారని, వాటికి అనుగుణంగానే గుంటూరు నగరాన్ని కూడా గ్రేటర్ గుంటూరు చేయుటకు నగర పాలక సంస్థకు దగ్గరగా ఉన్న గ్రామాలను విలీనం చేయడానికి ఆమోదం తెలిపామన్నారు. సదరు గ్రామాల్లో ఇప్పటికే త్రాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలూ ఉన్నాయన్నారు. విజయవాడ మరియు వైజాగ్ ల కంటే గుంటూరు నగరం ఎప్పుడో అభివృద్ధి చెందిందని, బ్రిటీష్ కాలంలోనే గుంటూరు నగరంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకునే గుంటూరు నగరాన్నిరాజధాని అమరావతి నగరానికి ధీటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, గుంటూరు ఎంపి, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ల సహకారంతో గుంటూరు నగరాన్నిసమగ్రాభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన

**మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్.. 2025లో 60 అద్భుత విజయాలు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య**

మంగళగిరి, మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య పేర్కొన్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఆయన బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తూ, 2025 సంవత్సరంలో చారిత్రక విజయాలను సొంతం చేసుకుందని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్ గా అమలు చేసిందని వెల్లడించారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు, 'దీపం-2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మందికి లబ్ది చేకూరిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద రికార్డు స్థాయిలో రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధికి పెద్దపీట వేసామని అబద్దయ్య అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 55 . 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశు ద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' కింద రూ.6,310 కోట్లు జమ చేశామని, ధాన్యం సేకరణ డబ్బులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. పోలవరం పనుల్లో వేగం పెంచడంతో పాటు, 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ను అరికట్టడానికి 'ఈగల్ టాస్క్ 'ఫోర్స్' ఏర్పాటు చేశామని, తద్వారా క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని నందం అబద్దయ్య తెలిపారు.



# నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**గుంటూరు కలెక్టర్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోనూ, నగర పాలక సంస్థ క్యాంపు కార్యాలయంలోనూ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలోనూ నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా ఐఏఎస్, గుంటూరు నగరపాలక సంస్థ నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎం.పద్మావతి చేతుల మీదగా నేటి దినపత్రిక సూర్య రీజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ నేతృత్వంలో నేటి దినపత్రిక సూర్య గుంటూరు సిటీ జర్నలిస్టులు స్టాఫ్ రిపోర్టర్ సూర్య నాయక్ (ఆర్.డి) లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాట నాగరాజు లు కలిసి ఆవిష్కరించుకోవడం జరిగింది.

## హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు



**తెనాలి మేజర్ న్యూస్ :** తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న కక్షతో దేగల ఆంజనేయులు అనే వ్యక్తిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు జంగా గంగ ను అరెస్టు చేసినట్లు వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు తెలిపారు. బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని వివరాలను సీఐ వెల్లడించారు. జంగా గంగ అతని భార్య లక్ష్మీ తిరుపతమ్మ తెనాలిలో నివాసం ఉండేవారు. గంగా భార్య తిరుపతమ్మ గతంలో కుమార్ ఇండస్ట్రీలో పనిచేసినప్పుడు అక్కడ పనిచేసే దేగల ఆంజనేయులుతో ఫోన్లో మాట్లాడుతు ఉండేదని ఆ విషయంపై గంగ తన భార్య తిరుపతమ్మను ప్రశ్నించగా ఇరువురికి ఘర్షణ జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనపై సుమారు మూడు నెలల క్రితం తిరుపతమ్మ తన భర్త గంగా పై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రెండు నెలల క్రితం తిరుపతమ్మ తన భర్తతో విడాకులు కావాలంటూ విడాకుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి నట్లు తెలిపారు. తిరుపతమ్మ తన పిల్లలతో కలిసి పట్టణంలోని రైస్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నట్లు, ఆంజనేయులు ప్రతిరోజు వెళ్లి వస్తున్నట్లు గమనించిన గంగ ఈనెల 26వ తేదీన తన భార్య ఇంట్లో ఆంజనేయులు ఉన్న సమయం చూసి అతనిపై కత్తితో దాడి చేసి పరారైనట్లు తెలిపారు. సీఐ మల్లికార్జునరావు, ఎస్ ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ పి ఆదిబాబు, కానిస్టేబుల్ సిహెచ్ శ్రీరామ్ తదితరులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డిఎస్పీ బి జనార్దన్ రావు, తదితరులు అభినందించినట్లు తెలిపారు.

## బెట్టింగులకు బానిసై దొంగగా మారాడు, అంతరాష్ట దొంగను అరెస్ట్



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** అతను చదివింది బీటెక్. చెడు స్నేహాల బాట పట్టాడు. బెట్టింగులకు అలవాటు పడ్డాడు. అంతే... డబ్బులు తేలికగా సంపాదించాలని అనుకున్నాడు. దానికోసం దొంగగా అవతారం ఎత్తాడు. కాలక్రమేన అంతా రాష్ట్ర దొంగగా మారాడు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పెనుగొండ మల్లికార్జున రెడ్డి ఏ మల్లి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి నాలుగు వరుస దొంగతనాల కేసుల్లో 16,00,000/-లు విలువైన 96 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి ఆభరణాలు రూ. 5,000/- చోరీ సొత్తు ను కొల్లిపర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఎస్పీ మాట్లాడుతూ...కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నంగి గ్రామానికి చెందిన మర్రి శివగోపి ఈ నెల 19వ తేదీన ఉదయం తన ఇంటికి తాళం వేసి, తాళం చెవిని ముగ్గు గిన్నెలో పెట్టి పొలం పనికి వెళ్లినాడు.మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసే సరికి తలుపుకు వేసిన తాళం తీసి ఉండటం, ఇంటి లోపలకి వెళ్ళి చూడగా బీరువా కూడా తెరిచి అందులో ఉన్న రూ.2,35,000/- విలువ గల 60 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు రూ. 5,000/- నగదును ఎవరో గుర్తు తెలియని వారు దొంగిలించుకుని పోయారని గుర్తించాడు. ఘటనకు సంబంధించి అదే రోజు కొల్లిపర ఎస్సై ప్రసాద్ కి ఫిర్యాదు చేయగా, సదరు ఫిర్యాదుపై కేసు నమోదు చేసినారు.తెనాలి డి.ఎస్.పి జనార్ధన్ పర్యవేక్షణలో తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్ దిశా నిర్దేశంలో కొల్లిపర ఎస్సై ప్రసాద్ సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితున్ని గుర్తించారు. ఈ దర్యాప్తులో ముసుగుతో ఉన్న ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బైకుపై తిరగడాన్ని సీసీ కెమెరాలు ద్వారా గమనించి, సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో వివరాలను తెలుసుకుని ఆరా తీయగా మల్లికార్జున రెడ్డి అలియాస్ మల్లి ఈ చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఇతను ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు నిర్ధారించారు.అంగతకుడు తెనాలి రూరల్ పరిధి కటేవరం, హాఫ్ పేట, మేడికొండూరు స్టేషన్ పరిధి జగడగుండ్లపాలెం గ్రామాల్లో చోరీకి పాల్పడ్డాడని ఎస్పీ సూచించారు. కేసులో ప్రతిభ కనబరిచిన డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐ లతోపాటు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## పింఛన్ దారులకు ముందుగానే పండుగ

- కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు
- పింఛన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే...
- పింఛన్లు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** పింఛన్ దారులకు ఒక రోజు ముందుగానే పండుగ వచ్చిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆలీనగర్ లో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పింఛన్ దారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ దారులకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్లు పెంచారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా వెయ్యి రూపాయలు పింఛన్లు పెంచిన ఘనత తమకే దక్కుతుందని చెప్పారు. దీంతోపాటు వ్యాధిగ్రస్తులు, వికలాంగులకు సైతం పింఛన్లు పెంచామన్నారు. గతంలోనూ రూ.200 నుంచి 2 వేల రూపాయలకు పింఛన్ పెంచింది తెలుగుదేశం పార్టీనేనని గుర్తు చేశారు. ఈ రోజున రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్నామని, సంక్షేమాన్ని ఇంటి వద్దకే తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షలకుపైగా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేవలం పింఛన్ దారులకు మేలు చేయడమే కాకుండా రాష్ట్రంలో యువత భవితకు బంగారు బాటలు వేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## అవిశ్వాస తీర్మానం మెజార్టీతో నెగ్గటం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండల ప్రజా పరిషత్ నూతన ఎంపీపీ ఎన్నిక జనవరి 5వ తేదీన నిర్వహించనున్నట్లు పెదకాకాని ఎంపీడీవో శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారిగా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు వ్యవహరించనున్నట్లు తెలిపారు గత సంవత్సరం నవంబర్ నెలలో పెదకాకాని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తుల్లిమిల్లి శ్రీనివాసరావు పై స్థానిక ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం రెండు బై మూడు మెజార్టీతో నెగ్గటంతో తుల్లిమెల్లి శ్రీనివాసరావు ఎంపీపీ పదవిని కోల్పోయారు. దీంతో నూతన ఎంపీపీ ఎన్నిక అనివార్యమైంది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

– ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులకు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు


– ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత చంద్రగిరి ఏసు రత్నం బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, నూతన ఉత్సాహంతో కొత్త సంవత్సరంలోకి అడుగుడుతున్న యువత భావితరాలకు, ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని వారు ఆకాంక్షించారు.అలాగే ప్రతి ఒక్కరు నిర్దేశిత లక్ష్యాలతో ముందుకు సాగి విజయం సాధించాలని, అందుకోసం శక్తివంచన లేకుండా పని చేయాలని సూచించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

– ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త అధ్యాయానికి ఆరంభం కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు బుధవారం ఎమ్మెల్యే నసీర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గతాన్ని పాఠంగా తీసుకొని నూతన సంవత్సరంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. సానుకూల ఆలోచనలతో ముందుకు సాగితే విజయాలు తప్పకుండా వస్తాయని పేర్కొన్నారు.

## పోలీసుల అదుపులో ద్విచక్ర వాహనాల దొంగ

**మంగళగిరి మేజర్ న్యూస్ :** విజయవాడ నగరంలో ఓ ప్రాంతానికి చెందిన బైకులు చోరీకి పాల్పడే ఓ వ్యక్తిని మంగళగిరి రూరల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.సేకరించిన వివరాలు మేరకు విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడేవాడని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. మంగళగిరి రూరల్ పరిధిలో చోరీకి గురైన రెండు బైకులను ఇతను వద్దనుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సదర వ్యక్తిపై ఇతర ప్రాంతాల్లో ఏమైనా కేసులు నమోదయ్యాయా అనే కోణంలో తమదైన శైలిలో పోలీసులు విచారిస్తున్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# గుంటూరు నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగర ప్రజలకు నూతన (2026) సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం మీ అందరికి మంచి జరగాలని, మీ కలలు నిజం కావాలని, సంతోషం, శాంతి, అదృష్టం, అన్ని శుభాలు జరగాలని, ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరం హాయిగా ఉండాలని 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# 2,3 తేదీలలో జిల్లా స్థాయి వాలీబాల్,కబడ్డీ ఆటల పోటీలు




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ఈనెల 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జిల్లా స్థాయిలో వాలీబాల్ కబడ్డీ కాటన్ పోటీలు జరుగుతాయని జన చైతన్య సమితి ప్రతినిధులు తుళ్లూరి సాంబశివరావు వెలితోటి అనిల్ కుమార్ తెలిపారు.మేర యువభారత్ గుంటూరు,యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వము సౌజన్యముతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా స్థాయిలో ఈక్రీడా పోటీలు పెదకూరపాడులోని జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు జరుగుతాయని వారు వివరించారు.ఈపోటీలలో 16 నుండి 29 సంవత్సరాలలోపు యువతి యువకులు పాల్గొనవచ్చని వారు వివరించారు.కబడ్డీ,వాలీబాల్,షటిల్ బ్యాడ్మింటన్,పరుగుపందెం,షాట్‌పుట్,లాంగ్ జంప్ పోటీలను నిర్వహించనునట్లు వారు తెలిపారు.జిల్లాస్థాయి క్రీడా పోటీలలో విజేతలకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన సర్టిఫికెట్లును బహుకరించినట్లు వారు వివరించారు. వివరాలకు 8886777767,9848977677 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారివరించారు.

# అభాగ్యులకు ఆసరాగా.. కూటమి పాలన తెదేపా మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** సమాజంలోని అభాగ్యులకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ఆసరాగా నిలుస్తున్నదని తెలుగుదేశం పార్టీ ముప్పాళ్ల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తొండపి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ మండలంలో ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేశామన్నారు. వృద్ధులు వికలాంగులు, వితంతువులు అనారోగ్యం బారిన పడిన అభాగ్యులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సహాయం వల్ల నెలవారి ఆరోగ్య వైద్య ఖర్చులతో పాటు కొన్ని పేద కుటుంబాలు సైతం వృద్ధులపై విసుగు చెందకుండా ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అభాగ్యుల సంక్షేమం కోసం ఏకకాలంలోనే పెంచిన పెన్షన్ను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ రహిత వస్తువులతో శుభాకాంక్షలు

**- కమిషనర్ పులి శ్రీనివాసులు**




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర శుభాకాంక్షలను ప్లాస్టిక్ రహిత వస్తువులతో తెలయ జేసుకోవాలని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పులి శ్రీనివాసులు నగర ప్రజలను కోరారు. నగరాభివృద్ధికి, నగర సుందరీకరణ, పరిశుభ్రత, పచ్చదనం పెంపుకు సహకరిస్తున్న నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్, ఎన్జీఓలు, అధికారులు, కార్యదర్శులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# 9 వరకు రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని జనవరి 2 నుండి 9వ తేదీ వరకు జిల్లాలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజ ముద్రతో రూపొందించిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనవరి 2వ తేదీన ఎస్. ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తారని తెలిపారు. మండల స్థాయిలో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఆయా తేదీల్లో గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పంపిణీ చేస్తారని చెప్పారు. జిల్లాలో మొత్తం 35,690 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందని వివరించారు. 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి మేడికొండూరు మండలం డోకిపర్రు, వరగాని గ్రామాలలో, వట్టి చెరుకూరు మండలం అనంతవరప్పాడు, ప్రత్తిపాడు మండలం కొండపాడు, దుగ్గిరాల మండలం చినపాలెం, చేబ్రోలు మండలం మేసరగడ్డ అనిత వరం, తెనాలి మండలం దేవరపల్లి సిరి గ్రామాల్లో జరుగుతుందన్నారు.3వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం పాలడుగు, వట్టి చెరుకూరు మండలం గారపాడు, ప్రత్తిపాడు మండలం కొండ జాగర్లమూడి, పెదనందిపాడు మండలం రావిపాడు, దుగ్గిరాల మండలం డీపీ అగ్రహారం, చింతలపూడి, తెనాలి మండలం నందివెలుగు గ్రామాల్లో జరుగుతుందన్నారు. 5వ తేదీ ఉదయం 10 గంటల నుండి వట్టి చెరుకూరు మండలం ముట్లూరు, కారంపూడిపాడు., ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు గ్రామాల్లో జరుగుతుందని చెప్పారు. 6వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం విషదాల, మధ్యాహ్నం 2 గంటల నుండి వెలవర్తిపాడు., వట్టి చెరుకూరు మండలంలో ఉదయం 10 గంటల నుండి లేమల్లెపాడు, వట్టి చెరుకూరు., ప్రత్తిపాడు మండలం ఈదులపాడు, పెదనందిపాడు మండలం రాజుపాలెం., దుగ్గిరాల మండలం తుమ్మపూడి, తెనాలి మండలం పినపాడు గ్రామాల్లో జరుగుతుందన్నారు. 7వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం సిరిపురం, వట్టి చెరుకూరు మండలం చామల్లపాడు, ప్రత్తిపాడు మండలం గనికపాడు, దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామాల్లో జరుగుతుందని తెలిపారు. 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం కొర్రపాడు, వట్టి చెరుకూరు మండలం యామర్రు, పెదనందిపాడు మండలం ఉప్పలపాడు, దుగ్గిరాల మండలం కొండూరు, తెనాలి మండలం సంగం జాగర్లమూడి గ్రామాల్లో జరుగుతుందన్నారు. 9వ తేదీన మేడికొండూరు మండలం మంగళగిరిపాడు, పొనుగుపాడు కండ్రిక, పొట్లపాడు., వట్టి చెరుకూరు మండలంకుర్నూతల, దుగ్గిరాల మండలం శృంగారపాడు గ్రామాల్లో జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని తమ పట్టాలను పొందాలని కోరారు.

# ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్న కూటమి ప్రభుత్వం - ఏఐఎస్ఎఫ్

**ఏఐవైఎఫ్ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన రౌడీషీట్ ను తక్షణమే ఎత్తివేయాలి ---ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ**




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య, యువజన సమాఖ్య ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు ఆందోళనకు దిగారు ముఖ్యంగా విద్యారంగ సమస్యలపై పోరాడుతున్నటువంటి అఖిల భారత విద్యార్థి సమాఖ్య, మరియు యువజన సమాఖ్య నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం రౌడీ షీట్ ను ఓపెన్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని భగత్ సింగ్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు చూసి విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండించారు.తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన నాయకత్వం రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజుస్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగింది, నేడు రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత కేసులు తొలగిస్తామని అనేక సభలలో సమావేశాలలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు తన కుమారుడు నారా లోకేష్ గారు ఎన్నికల సమయంలో విద్యార్థులకు ,యువజనలకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరైతే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వాళ్లను అణిచివేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించేటువంటి వారు ఈ రాష్ట్రంలో ఎవరూ ఉండకూడదనేటువంటి ఉద్దేశ్యంతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఒక హిట్లర్ పరిపాలనను తలపిస్తూ రౌడీ షీట్లు, పీడీ యాక్టు ఓపెన్ చేసి ఉద్యమాలను అణిచివేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు, విద్యార్థి సంఘాల నాయకులు మర్డర్లో,మానభంగాలో రేప్ లు చేయలేదని విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నటువంటి నాయకుల పైన మీ ప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. తమ హక్కులపై ప్రశ్నిస్తున్న విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య,షేక్. వలి , జిల్లా కార్యదర్శి యశ్వంత్, సహాయ కార్యదర్శి అమర్నాథ్, నగర నాయకులు అజయ్ , సతీష్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 5వ తేదీన గుంటూరు రానున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల చివరి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్ లో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అచ్చటకు సమీపంలో జాతీయ రహదారికి అవతల వైపు హెలిపాడ్ కు తనిఖీ చేశారు. ఏర్పాట్లను ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రతినిధులు గజల్ శ్రీనివాస్, రామచంద్ర రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్, తహసిల్దార్లు వెంకటేశ్వర రావు, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుని సన్నిధిలో స్వామి వాసు దేవానంద్ సరస్వతి మహారాజ్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఉత్తరాఖండ్ జ్యోతిర్ మఠం పీఠాధిపతి స్వామి వాసు దేవానంద్ సరస్వతి మహారాజ్ బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరిలో వేంచేసి ఉన్న శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయన ఎగువ సన్నిధిలోని శ్రీపానకాల లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదే రోజు సాయంత్రం దిగువ సన్నిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు స్వామి వాసు దేవానంద్ సరస్వతి మహా రాజ్ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు.

# అన్న క్యాంటీన్లో నాణ్యమైన, రుచికరమైన , శుభ్రమైన ఆహారం అందించాలి





**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజలకు అన్న క్యాంటీన్లో నాణ్యమైన, రుచికరమైన , శుభ్రమైన ఆహారం నిర్దేశిత పరిమాణంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సూచించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి మిర్చి యార్డులోని అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్లో పరిసరాల శుభ్రతను, ఉదయం సరఫరా చేస్తున్న అల్పాహారంను పరిశీలించారు. రోజువారీగా అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసే వారి సంఖ్యను, నిర్వహణ, శుభ్రత పనులు తదితర వివరాలను క్యాంటీన్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నారు. అల్పాహారం తీసుకుంటున్న పలువురు కార్మికులు, మిర్చి అమ్మకానికి తీసుకువచ్చిన రైతులతో, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాల డ్రైవర్ లతో జిల్లా కలెక్టర్ అన్న క్యాంటీన్లో సరఫరా చేస్తున్న ఆహార నాణ్యత పై అభిప్రాయాలను తెలుసుకున్నారు, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా అల్పాహారంను భుజించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారంను అందించాలన్నారు. క్యాంటిన్లో భోజనశాల, భోజనాలు సరఫరా చేసే ప్రాంతాలు, క్యాంటీన్ ఆవరణ నిరంతరం శుభ్రపరుస్తూ ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. అన్నా క్యాంటీన్లో ఆహార సరఫరాతో పాటు, ఇతర మౌలిక సౌకర్యాల నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లిఎన్ టీ ఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ లి మిర్చి యార్డ్ సమీపంలోని సుబ్బారెడ్డి నగర్ లో జనవరి నెల ఎన్ టీ ఆర్ సామాజిక భద్రత పెన్షన్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పలువురు వృద్ధులు వితంతువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెన్షన్ దారుల జీవన విధానం, రేషన్ సరఫరా, ఆరోగ్య పరిస్థితిని, ప్రభుత్వం నుంచి అందుతున్న వైద్య సేవలు వివరాలను తెలుసుకున్నారు. పలువురు స్థానికులు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు తదితర అంశాలపై తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం కెవిపి కాలనీలో నిర్మాణంలో ఉన్న సిమెంటు రోడ్డు ను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రహదారుల ల నిర్మాణం పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు నిర్మాణ ప్రదేశంలో సైడ్ డ్రైన్లపై ఉన్న పైపులైన్లను పక్కకు మార్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఎంహెచ్ఓ డా. లక్ష్మీనారాయణ, ఉపాసెల్ పిఓ సింహాచలం, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో సమాజానికి పెనుముప్పు

**– ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ**

**– డీ ఎడిక్షన్ సెంటర్లో నూతన సంవత్సర వేడుకలు**



**మంగళగిరి మేజర్ న్యూస్:** నూతన సంవత్సర సందర్భంగా నేటి నుండి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని,మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు సమాజానికి పెనుముప్పుగా పరిణమించాయని ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ పేర్కొన్నారు. మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్లో ఉన్న డీ ఎడిక్షన్ సెంటర్ లో చికిత్స పొందుతున్న మైనర్ బాలుడితో బుధవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మైనర్ బాలుడితో కేక్ కట్ చేయించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆకే రవికృష్ణ మాట్లాడుతూ గుంటూరులో జరిగిన ఓ అవగాహన కార్యక్రమంలో స్పందించిన ఓ తల్లి ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు కాల్ చేసి తన కుమారుడిని మత్తు చెర నుండి విడిపించాలని సహాయం కోరిందని, సదరు మైనర్ బాలుడ్ని ఈగల్ సహాయంతో మంగళగిరిలోని డీ ఎడిక్షన్ సెంటర్ చేర్పించామని పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని మత్తుకు బానిస అయినవారు కొత్త మార్గం ప్రారంభించేవిధంగా జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా తమ పిల్లలు మత్తుపదార్థాలకు బానిసలయ్యారని అనుమానం వస్తే వారి తల్లిదండ్రులు వెంటనే 1972 ద్వారా సమాచారం అందించి, తమ పిల్లల జీవితాల్లో సానుకూల మార్పుకు సహాయం పొందాలని కోరారు. మత్తుపదార్థాల బారిన పడిన యువత, విద్యార్థుల్లో అవగాహన పెంచి డీ ఎడిక్షన్ సెంటర్ల ద్వారా సమగ్ర చికిత్స అందించడం, తిరిగి వారిని చదువులు దిశగా మళ్లించి ఉన్నత విద్యను అందించడమే ఈగల్ సంస్థ లక్ష్యమని అన్నారు. అనంతరం చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యుల నుండి అడిగి తెలుసుకున్నారు. మైనర్ బాలుడికి ధైర్యం చెప్పి. అండగా ఉంటామని, త్వరగా కోలుకుని మంచి భవిష్యత్తు నిర్ణయించుకోవచ్చని బాలుడిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నగేష్ బాబు, డిఎస్పీ సిగయ్య, గుంటూరు ఈగల్ సిఐ విక్టర్, ఎస్ఐ సునీల్బాబు, సైకియాట్రి విభాగం హెచ్డి పవన్ కుమార్, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి ఎనలేని సేవలు అందించిన వాజపేయ్



గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మూడో మండల అధ్యక్షురాలు గాయత్రి బెహరా గారి ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజపేయ్ గారి శత జయంతి సందర్భంగా అటల్ స్మృతి సమ్మేళన్ కార్యక్రమాన్ని గుంటూరులోని బ్రాడీపేటలో గల బండ్లమూడి హనుమాయమ్మ హిందూ మహిళ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శ్రీ జూపూడి రంగరాజు గారు పాల్గొని మాట్లాడుతూ వాజ్పేయి ఈ దేశానికి చేసిన ఎనలేని సేవలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే పోఖ్రాన్ లో వాజ్పేయి గారు చేసిన అణు పరీక్షలు గురించి, ఆయన చిన్నతనంలో ఎదుర్కొన్న సవాళ్ళ గురించి, కార్గిల్ యుద్ధం సమయంలో ఆయన దేశాన్ని నడిపించిన విధానం గురించి, ఆయన ఏర్పాటు చేసిన సర్వ శిక్షణ అభియాన్ గురించి, గ్రామీణ సడక్ యోజన పేరుతో ఆయన ఏర్పాటు చేసిన రోడ్ల కనెక్టివిటీ గురించి, ఇలా అనేక విషయాలను రంగరాజు గారు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడవ మండల బిజెపి అధ్యక్షురాలు గాయత్రి బెహరా అధ్యక్షత వహించగా, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు ధారా అంబేద్కర్ , మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సంఘ మహాలక్ష్మి , మహిళా మోర్చా జిల్లా కోశాధికారి డాక్టర్ ప్రవంతి బీ హెచ్ హెచ్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కౌసల్య , 32 వ డివిజన్ పోలింగ్ బూత్ అధ్యక్షులు అన్న బాల రంగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆపదలో ఉన్నవారికి చేయూతగా నిలవడం మానవ ధర్మం ఖిద్మత్ టీం లీడర్ షేక్ షఫీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మానవ ధర్మమని ఖిద్మత్ టీం లీడర్ షేక్ షఫీ అన్నారు.నగరానికి చెందిన పలువురు యువకులు ఖిద్మత్ టీంలో చేరారు. ఖిద్మత్ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలోఖిద్మత్ టీం లీడర్ షేక్ షఫీ మాట్లాడుతూ... యువత ఖిద్మత్ టీం సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకోవడం అభినందనీయమన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి సమాజ సేవకు ఖిద్మత్ టీం ముందుకు సాగుతుందన్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఖిద్మత్ టీం కుల, మత, రాజకీయాలకు అతీతంగా అండగా నిలవడంతో పాటు ఆర్థిక సహాయాలను, నిత్యవసర సరుకులను అందజేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో తమ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినగురజాల శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాలనియోజకవర్గం ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం నేపథ్యంలో గురజాల నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు.అదే సమయంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లరి అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖాల మంత్రి, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుధవారం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆశయాల సాధనకు ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిద్దామని, కలలు సాకారం చేసుకునేందుకు క్రమశిక్షణతో శ్రమిద్దాం అన్నారు. శాంతి, క్రాంతి ని పెంచేందుకు ఈ కొత్త ఏడాదిలో సమిష్టి కృషి చేద్దామని, ప్రగతి సంక్షేమాలతో నవవసంతం ప్రజలకు ఆయురారోగ్య, ఆనందాలు పంచాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# గీతా మందిరంలో పాత కమిటీకే మళ్ళీ చోటు

- అభయశ్రీ కే ఆర్యవైశ్య మహాసభ ఓటు
- ఛైర్మన్‌గా వెలుగూరి ప్రమాణస్వీకారం
- త్వరలో నూతన కళ్యాణ మండపం నిర్మిస్తామన్న రత్నప్రసాద్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గీతా మందిరం అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు రెండో పర్యాయం ఛైర్మన్‌గా నియమితులైన వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ ప్రకటించారు. ఇప్పటికే ఎంతో చేశామని.. ఇంకా చేయాల్సింది చాలా ఉందని.. ఇకపై మరింతగా ఆధునీకరించి యావత్ ఆర్యవైశ్య సమాజానికి పూర్తి ఉపయుక్తంగా మలచాలన్నదే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు.గుంటూరు శ్రీ కన్యకా పరమేశ్వరి ధర్మ సత్ర సంఘమైన గీతా మందిరానికి ప్రస్తుతం పాలకవర్గంగా వ్యవహరిస్తున్న కమిటీ కాలపరిమితిని ఆర్యవైశ్య మహాసభ తిరిగి మరో మూడేళ్లు పాటు పొడిగించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ అధికారికంగా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ముక్కోటి దేవతలంతా ఒక్కటై శ్రీ మహా విష్ణువును సేవించి తరించేందుకు తరలి వచ్చే పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున మళ్ళీ గీతా మందిరం ఛైర్మన్‌గా వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. ఆర్ అగ్రహారంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వెనుక వైపు ఉన్న గీతామందిరంలో మంగళకరమైన మంగళవారం ఆర్యవైశ్య మహాసభ గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ రవీంద్ర కుమార్ స్వయంగా ఛైర్మన్ రత్నప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులుగా టి శ్రీనివాస బాబు, ఎంవిఎస్ఎస్ఎస్ రమేష్, కెజెఎస్ఎస్ ప్రతాప్, టీఎమ్ రవి కుమార్, బి.బాపారావు, ఎం.గౌరీ శంకర్, ఎన్. హరీష్, జి.శ్రీమాన్, కె. వెంకటేశ్వరరావు, ఐ.ప్రమీలారాణి, ఎ. వసుంధర తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, గీతా మందిరానికి దేవాదాయ శాఖ స్వయం ప్రతిపత్తి కల్పించిందని గుర్తు చేశారు. దాని ప్రకారం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలోనే గీతా మందిరం కమిటీ నియామకం కొనసాగుతుందని ఆయన వివరించారు. దానికి అనుగుణంగానే అన్ని నియమ నిబంధనలకు లోబడి తమ రాష్ట్ర అధ్యక్షుడు పాత కమిటీనే యథాతథంగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించి నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఆయన ఆదేశాల ప్రకారమే తాను ప్రత్యేకంగా హాజరై స్వయంగా ప్రమాణస్వీకారం చేయించినట్లు ఆయన వెల్లడించారు. ఛైర్మన్ వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక గీతా మందిరం అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం తన పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో మరోమారు ఛైర్మన్‌గా నియమించిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, అందుకు సహకరించిన గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ రవీంద్ర కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. గీతా మందిరం అభివృద్ధిలో భాగంగా త్వరలోనే నూతన కళ్యాణ మండపాన్ని తమ సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆర్యవైశ్యుల ఆకాంక్షలకు అనుగుణంగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య ప్రముఖులు, లింగమల్లి రమేష్, ఇమిడిశెట్టి సత్యనారాయణ, పబ్బిశెట్టి లక్ష్మీనారాయణ, సిహెచ్.వి.చక్రపాణి, తిరువీదుల శేఖర్, రంగన్న శ్రీను, తాడేపల్లి శివకుమార్ తదితరులు హాజరై ఛైర్మన్ రత్నప్రసాద్‌తో పాటు పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పలు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు హాజరై శాలువాలతో సత్కరించారు.

# పేదలకు యన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు కొండంత భరోసానిస్తుంది

## - నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న యన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ వారికి కొండంత భరోసానిస్తుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. బుధవారం నగరంలోని 37వ డివిజన్ లోని రామన్న పేట, 33వ డివిజన్ లోని బ్రాడీపేట ప్రాంతాలలో ప్రభుత్వం అందిస్తున్న యన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతు మహిళకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను 4 వేలు చేసి పెన్షన్ దారులకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కుల మత పార్టీలకతీతంగా అర్హులైన పేద ప్రజలకు అందజేస్తుందని తెలియచేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధితో పాటు ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజధాని అమరావతిని నిర్మించడానికి కృషి చేస్తుందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను కూడా వేగవంతంగా చేస్తుందని, రాష్ట్రంలో ఎన్నోనూతన కంపనీలు వచ్చేలా చేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేస్తుదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 33 వ డివిజన్ అధ్యక్షులు పోపూరి నరేంద్ర, రాష్ట్ర టిడిపి పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతరావు, ఉప్పుటూరి పేరయ్య, వజ్జా రామకృష్ణ, సూర్యం, కొల్లి అనిల్, మన్నవ వంశీ, దూదికి సాంబయ్య, నరేష్, జాన్ సైద, రాష్ట్ర తెలుగు యువత నాయకులు యన్.డి.ఏ కూటమి నాయకులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది బూసి సుబ్బారావు ఘన నివాళి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** కక్షిదారులకు తన వంతుగా న్యాయ సహాయం చేస్తూనే మరొకపక్క విద్యార్థులు, నిరుపేదలకు న్యాయవాది బూసి సుబ్బారావు ఉచితంగా నోటరీ సేవలు అందించారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, తెదేపా నాయకులు బుడగాల సుబ్బారావు లు కొనియాడారు. బుధవారం సీనియర్ న్యాయవాది బూసి సుబ్బారావు తొమ్మిదోవ వర్ధంతి సందర్బంగా బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే అభ్యుదయ భావజాలం ఉన్న వ్యక్తి కావడంతో న్యాయవాద వృత్తిలో అదే వరవడిని కొనసాగిస్తూ కక్షదారులు, విద్యార్థులు, నిరు పేదలకు తలవంతంగా సేవలందించారని పేర్కొన్నారు. న్యాయవాదులు బగ్గి నరసింహారావు, రాజవరపు నరసింహారావు, పూజల వెంకట కోటయ్య, జొన్నలగడ్డ విజయ్ కుమార్, షేక్ జానీ ఖజావలి లు ప్రసంగించారు. తొలుత పలువురు బూసి సుబ్బారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నం మణి బాబు, ఏఐటియుసి



పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, న్యాయవాదులు నరిశేటి వేణుగోపాల్, చవలా బాలకోటయ్య , అవ్వారు శ్రీనివాసరావు, షేక్ నాగుర్, తోట రామ తిరుపతయ్య, నాయకులు మంగళపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.